# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం 23 నవంబర్ 2023 పేజీలు : 6






## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ సీఎం జగన్ అవ్వాలి

► ఎమ్మెల్సీ మేరిక మురళీధర్

2






## సైకో వైసీపీ అరాచక పాలనకు...

2

# స్వస్తి పలకాలి!

► మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధిచెప్పాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిట్ట మూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుక్కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పార్టీ అధినేత ప్రకటించిన మేనిఫెస్టోను వివరించి, కరపత్రాలు అందజేశారు. పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలను వివరించారు. సైకో పాలనకు ప్రజలు స్వస్తి పలకాలని, ప్రజలు ఆలోచించి రాష్ట్రంలో రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీనీ తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు.రాష్ట్రంలో దోపిడీ తప్ప ఏమీ జరగటం లేదు అని పిల్లల భవిష్యత్, భావితరాల భవిష్యత్తు్ను నిలు వునా నాశనం చేస్తున్నారు అని మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం అన్నారు.యువత రాష్ట్రం నుంచి వలసలు పోతున్నారంటూ ఆయన స్పష్టం చేశారు.దోపిడీ విధానం తప్ప రాష్ట్రంలో ఏం జరుగుతుంతో అందరికీ అర్థమవుతోందని, ఇకనైనా బంగారు భవిష్యత్ అందించే వారినే గుర్తించాలని ప్రజలను కోరారు.

చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)



# బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

► బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదాన్ని ప్రజలకు తీసుకెళ్లాలి.

► తెదేపా సీనియర్ నేత కంకణాల రామ్మోహన్ నాయుడు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ముందుచూపు దూర దృష్టి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయాలంటే విజన్ ఉన్న నాయకుడు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కంకణాల రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజ కవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా, ముఖ్యమంత్రిగా విశేష అనుభవం ఉన్న మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దర్శనీకుడు

మిగతా 2 లో

ప్రజాప్రశ్న
గురువారం 23 నవంబర్ 2023

# బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**మొదటిపేజీ తరువాయి :** విజన్ ఉన్న నాయకుడు బిల్ గేట్స్, బిల్ క్లింటన్, సత్య నాదెండ్ల, వంటి అగ్ర నాయకులతో కలిసి సాఫ్ట్ వేర్ రంగాన్ని పరుగులు పెట్టించి ప్రపంచ దేశాలలో ఆంధ్రులు, వివిధ సాఫ్ట్వేర్ రంగాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారంటే చంద్రబాబు హైదరాబాదును నిర్మించిన హైటెక్ సిటీ లక్షలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని. ఒకవైపు సాంకేతిక రంగాన్ని, మరోవైపు తెలుగుజాతి ఆవృత్యాన్ని ప్రపంచం నలుమూలల విస్తరింప చేసిన నారా చంద్రబాబు నాయుడు ను మించిన వ్యక్తులు లేరని. అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ కి ప్రజలు మద్దతు పలకాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు నే గెలిపించి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని ప్రజలు అభివృద్ధి కావాలో అరాచక పాలన కావాలో నిర్ణయించాలంటే. ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాబు షూరిటీ భవిష్యట్ గ్యారెంటీ నినాదంతో ప్రజల్లోకి వెళ్లి మండల జిల్లా నాయకత్వం ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి వ్యక్తికి 2024లో తెలుగుదేశం పార్టీ ఏం చేయబోతున్నాం అన్నది ప్రజలకు వివరించి తెలియజేప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల్లో ఒక ప్పుడు ఒక తెలంగాణ లో అభివృద్ధి పథంలోకి దూసుకు వెళుతుందని అదే ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి లేదని అభివృద్ధి కావాలో అరాచకం కావాలో ప్రజలే తెలుసుకోవాలని 2024 ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా ఇరు పార్టీలు తీసుకున్నప్పటికీ గెలుపు తెలుగుదేశం పార్టీ దేనాని ప్రజలు ఆలోచించి ఓటు వేస్తే రాష్ట్రప్రజల భవిష్యత్తుకు బాటలు వేయగల సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీ కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని అంతిమ విజయం తెలుగుదేశం పార్టీ దే కావాలని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాలని కంకణాల రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

**గూడూరు రూరల్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మేజర్ న్యూస్. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని. ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం పక్కనున్న 8.
వ సచివాలయాల సంబంధించి వార్డు కన్వీనర్లు బట్ట గోపి యాదవ్. శివ చైతన్య.. జమ్మల వాసు.జమ్మలసుకన్య .ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు .వాలంటీర్లు. కార్యకర్తలు .వైఎస్ఆర్ సీపీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావాలన్నారు.గూడూరుపట్టణంలోని 8 .వ సచివాలయంలో ఏపీ వై నీడ్ జగన్ అనే కార్యక్రమా కార్యక్రమంలోఆయనపాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడం జరిగిందన్నారు. .పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో జగనన్న రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి. గ్రామాల్లో సచివాలయాలు,వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే బాధ్యతను చేపట్టడం జరిగిందన్నారు. .ప్రజల సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తున్న ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అభివృద్ధి పాలనను ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయం,వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారని అన్నారు.2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.




# సైకో ఆరాచక పాలనకు స్వస్తి పలకాలి”





**చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సైకో ఆరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధిచెప్పాలని ఆయన పేర్కొన్నారు. బాబు షూరిటీ – భవిషత్ కి గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా.చిట్టమూరు మండలం – యాకసిరి గ్రామం లో మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో,స్థానిక నాయకులు బసివిరెడ్డి కృష్ణా రెడ్డి, అబ్బయ్య నాయుడు, డీఆర్ నాగుర్ బాబు,గుంపర్ల చిన్నరావు, ఎన్ఆర్ఐ అనురాధ, శిఖమణి, శ్రీనివాసులు నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను,బాండ్ లను అందించి ప్రచారం చేసి,స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న రాక్షస, కక్ష పూరిత పాలనను వివరించి, టిడిపి– జనసేన ఉమ్మడి అధికార ప్రభుత్వంలో బాబు చేయబోయే అభివృద్ధి – సంక్షేమాల గురించి వారికి వివరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పార్టీ అధినేత ప్రకటించిన మేనిఫెస్టోను వివరించి, కరపత్రాలు అందజేశారు. పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలను వివరించారు. సైకో పాలనకు ప్రజలు స్వస్తి ఎలకాలని, ప్రజలు ఆలోచించి రాష్ట్రంలో రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీనీ తీసుకురావాలని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడాన్ని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా “సత్యం గెలిచింది.అసత్యంపై యుద్ధం మొదలైంది. మన నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యం. చంద్రబాబు నీతి, నిజాయతీ, వ్యక్తిత్వం తలెత్తుకొని నిలబడ్డాయి. తప్పు చేయను చేయనివ్వను.. అని చెప్పే చంద్రబాబు మాటలు నిజమయ్యాయి అని. 50 రోజులైనా ఒక్క ఆధారమూ కోర్టు ముందు ఉంచలేకపోయారు అని ఆయన అన్నారు.కుట్రలు, కుతంత్రాలు న్యాయం ముందు ఓడిపోయాయి అని. ఈ కేసులో ఆరోపించినట్లు షెల్ కంపెనీలు లేవని తేలిపోయిందని. చంద్రబాబు రాజకీయ జీవితంపై మచ్చ వేసేందుకు కుట్ర చేశారని తేలిపోయింది” మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్రంలో దోపిడీ తప్ప ఏమీ జరగటం లేదు అని పిల్లల భవిష్యత్, భావితరాల భవిష్యత్తు నిలు వునా నాశనం చేస్తున్నారు అని మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం అన్నారు.యువత రాష్ట్రం నుంచి వలసలు పోతున్నారంటూ ఆయన స్పష్టం చేశారు.దోపిడీ విధానం తప్ప రాష్ట్రంలో ఏం జరుగుతుంతో అందరికీ అర్థమవుతోందని, ఇకనైనా బంగారు భవిష్యత్ అందించే వారినే గుర్తించాలని ప్రజలను కోరారు. కుప్పం నియోజకవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా, ముఖ్యమంత్రిగా విశేష అనుభవం ఉన్న మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దర్శనీకుడు విజన్ ఉన్న నాయకుడు బిల్ గేట్స్, బిల్ క్లింటన్, సత్య నాదెండ్ల, వంటి అగ్ర నాయకులతో కలిసి సాఫ్ట్ వేర్ రంగాన్ని పరుగులు పెట్టించి ప్రపంచ దేశాలలో ఆంధ్రులు, వివిధ సాఫ్ట్వేర్ రంగాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారంటే చంద్రబాబు హైదరాబాదును నిర్మించిన హైటెక్ సిటీ లక్షలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని. ఒకవైపు సాంకేతిక రంగాన్ని, మరోవైపు తెలుగుజాతి ఆవృత్యాన్ని ప్రపంచం నలుమూలల విస్తరింప చేసిన నారా చంద్రబాబు నాయుడు ను మించిన వ్యక్తులు లేరని. అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ కి ప్రజలు మద్దతు పలకాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు నే గెలిపించి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని ప్రజలు అభివృద్ధి కావాలో అరాచక పాలన కావాలో నిర్ణయించాలంటే. ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాబు షూరిటీ భవిష్యట్ గ్యారెంటీ నినాదంతో ప్రజల్లోకి వెళ్లి మండల జిల్లా నాయకత్వం ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి వ్యక్తికి 2024లో తెలుగుదేశం పార్టీ ఏం చేయబోతున్నాం అన్నది ప్రజలకు వివరించి తెలియజేప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల్లో ఒకప్పుడు ఒక తెలంగాణ లో అభివృద్ధి పథంలోకి దూసుకు వెళుతుందని అదే ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి లేదని అభివృద్ధి కావాలో అరాచకం కావాలో ప్రజలే తెలుసుకోవాలని 2024 ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా ఇరు పార్టీలు తీసుకున్నప్పటికీ గెలుపు తెలుగుదేశం పార్టీ దేనాని ప్రజలు ఆలోచించి ఓటు వేస్తే రాష్ట్రప్రజల భవిష్యత్తుకు బాటలు వేయగల సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సుబ్రహ్మణ్యం,బలరామయ్య, శరీష్,వెంకటయ్య,గోపి,అభిలాష్,వెంకటకృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,మండలం నాయకులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, హరినాద్, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి , దువ్వూరు భారతి రెడ్డి,గుండుబోయిన కస్తూరయ్య,ఆరూరు గిరినాయుడు,నరేష్ రెడ్డి, దొడ్డగ వెంకటరమణ, కల్లూరు మణి,కాపూలూరు చెంచురామ చారి, రషీద్ మండల నాయకులు, స్థానికలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ కే ఆర్ డిగ్రీ కళాశాలలోపురుషుల క్రీడా పోటీలు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అంతర కళాశాల పురుషుల క్రీడా పోటీలను స్థానిక ఎస్ కే ఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ జి. ఎం. సుందరవల్లి మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంను ప్రారంభించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలు ఆయన జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలి, ఎస్.ఆర్జె.డి. డిగ్రీ కళాశాల ఆత్మకూరు, కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నెల్లూరు, మొదలగు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి రోజు హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, టేబుల్ టెన్నిస్ ప్రారంభమయ్యాయి. హ్యాండ్ బాల్ పోటీలలో విజేతలుగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలి, మరియు రన్నర్స్ గా విక్రమసింహపురి విశ్వవిద్యాలయం క్రీడా విభాగానికి చెందిన జట్లు పోటీలో నిలిచాయి. ఈ క్రీడలలో పాల్గొన్న విద్యార్థులను అలాగే విజేతలైన కావలి జవహర్ భారతి కళాశాల క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు. క్రీడా విద్యకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఇస్తున్న ప్రాధాన్యతను మరియు ప్రోత్సహిస్తున్న తీరును వివిధ వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీనివాసులు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి నారాయణరాజు యూనివర్సిటీ పరిశీలకులు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు మరియు వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
గురువారం 23 నవంబర్ 2023

# అధిక లోడ్లతో గుంతలుగా మారిన రోడ్లు అక్రమ మైనింగ్ వల్ల కరిగిపోతున్న కొండలు





- ఎప్పుడు సైదాపురం రోడ్ల కి విముక్తి ఎదురు చూస్తున్న ప్రజలు
- అధికారులు చర్యలు తీసుకోకపోతే భారీ ఎత్తున ఉద్యమం తప్పదు
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంట శ్రీనివాసులు రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో అస్తవ్యస్తంగా రోడ్లు ఉన్నప్పటికీ అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు సైదాపురం పొదలకూరు రోడ్డుకి 35 బార్ 6 నుండి 54 కిలోమీటర్ల వరకు రహదారి వెడల్పు మరియు మరమ్మత్తులకు సంబంధించి 45 కోట్లు మంజూరు చేసినట్లుగా 18 నవంబరు 2022న సైదాపురం మండలం పరిషత్ కార్యాలయం ఆవరణలో శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించినటువంటి విధి విధానాలను రూపకల్పన చేసి రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభిస్తామని చెప్పి ఒక సంవత్సరం పూర్తి అయినప్పటికీ పనులు ప్రారంభించకుండా ఈ ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఈ రోడ్డుమీద ప్రయాణిస్తూ దాదాపు ఈ నాలుగు సంవత్సరాల ఆరు నెలల్లో 30 మందికి పైగా ఆసుపత్రి పాలు అవ్వడం జరిగింది అదేవిధంగా ఈ ప్రాంతంలో జరుగుతున్నటువంటి అక్రమ మైనింగ్ అధిక బరువుతో పోతున్నప్పటికీ వందలాది లారీలు ప్రతినిత్యం తిరుగుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఆర్ అండ్ బి అధికారులు కానీ ఆ రెవెన్యూ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో రోడ్లు పూర్తిగా పాడైపోవడం జరిగింది గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వేసినటువంటి రోడ్లు తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల ఆరు నెలల్లో ఒక్కసారి కూడా కనీసం మరమతులకు నోచుకోనంటూ వంటి పరిస్థితి నాలుగు రోజులు ముందు ఆర్టీసీ బస్సు అదుపుతప్పి గుంటలో నుండి పక్కన చెట్టుల్లోకి దూసుకు వెళ్లిన పరిస్థితి డ్రైవర్ అప్రమత్తం ఉండడంవల్ల తప్పిన ప్రమాదం ప్రయాణికులు ఆ రోడ్డులో ప్రయాణించాలంటేనే గగ్గోలు పెడుతున్నటువంటి పరిస్థితి ఈ ప్రాంతలో తిరుగుతున్నటువంటి వాహనాలు అన్నింటికీ రోడ్ టాక్స్ వసూలు చేస్తున్నారా లేదా అనేటువంటి అనుమానం వస్తుంది పులికలపాడు నుండి రాపూర్ వరకు రోడ్డు ఆరు కిలోమీటర్లు రోడ్డు మరమ్మతులు చేయకుండా గత తొమ్మిది సంవత్సరాల ఆరు నెలలుగా ఇదే విధమైనటువంటి పరిస్థితి కాబట్టి ఈ రెండు రోడ్లు కూడా సకాలంలో పూర్తి చేసే ప్రజలకు అందుబాటులో తేవాలని అక్రమమైన మైనింగ్ ని వెంటనే ఆపాలని అధిక బరువు వెతుకు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి వెంటనే వాటిని ఆపి సైదాపురం ప్రాంతంలో దాదాపు 200 లకు పైగా యార్డ్లను నిర్వహిస్తూ ఒక్కో యాడుకు ఒకటిన్నర లక్ష నుంచి రెండు లక్షల రూపాయల అధికారులకు ముట్టజెప్పి అక్రమం మైనింగ్ సాధిస్తున్నటువంటి వారిచేత ఈ రోడ్డు మరమ్మతులు కూడా చేపించాలని అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, వెంటనే స్పందించి దీన్ని డిమాండ్ ని పరిశీలించకపోతే దీన్ని ఒక ఉద్యమంలాగా ముందుకు తీసుకెళ్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంట శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

# సిఎం జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యం





- వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి
- ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి సాధ్యం అవుతుందని నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి లు స్పష్టం చేశారు.బుధవారం నాయుడుపేట మండలంలోని పూడేరు సచివాలయ వద్ద జరిగిన వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని చేకూర్చుతున్న విషయాన్ని వారు ప్రస్తావించారు.ఇందులో బాగాగానే అమ్మ ఒడి,చేయూత,ఆసరా,విద్యా దీవెన,వసతి దీవెన,రైతు భరోసా తదితర పథకాలు అమలు జరుగుతున్నట్టు వారు గుర్తు చేశారు.దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా సంక్షేమ పథకాల సొమ్మును జమ చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. తొలిత వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయం వద్ద వైసిపి జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్ శాంతమ్మ, అరవ పెరిమెడి సర్పంచ్ రెడ్డం శంకరయ్య,మాజీ సర్పంచులు రత్నమ్మ,భూపయ్య,వైసీపీ నాయకులు చెంగారెడ్డి,రమేష్ రెడ్డి,రమణారెడ్డి,కార్యదర్శి సాయితదితరులు పాల్గొన్నారు.



# బెస్తల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ఏపీ సర్కార్

- టీడీపీ బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు పిజి.వెంకటేష్
- కనీసం ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేదని మండిపాటు
- మత్స్యకార దినోత్సవాన్ని తూతూ మంత్రంగా జరిపారు
- ఒక్కటంటే ఒక్క నామినేటెడ్ పోస్ట్ కూడా ఇవ్వని వైసీపీ సర్కార్

**కర్నూలు ( ప్రశ్న న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారులు, గంగపుత్రుల పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోంది. మరోవైపు నవంబర్ 21న ఘనంగా మత్స్యకారుల దినోత్సవాన్ని జరిపించాల్సిన బాధ్యత కలిగిన ఏపీ సర్కార్, తూతూ మంత్రంగానే జరిపించిందని నంద్యాల టిడిపి బెస్త సాధికార కమిటీ జిల్లా ప్రెసిడెంట్ పీజీ వెంకటేశ బెస్త అసంతృప్తి వ్యక్తం చేశారు.

## బెస్తలను మోసం చేస్తున్న సర్కార్..

నిరక్షరాస్యులైన మత్స్యకారులను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా, నిరక్షరాస్యులైన సంప్రదాయ మత్స్యకారులైన బెస్తల సంక్షేమం గాలికొదిలేసిందన్నారు.

## ఇన్ లాండ్ మత్స్యకారులకు తీవ్ర అన్యాయం..

ఇన్ లాండ్ ఫిషరీస్, చెరువుల్లో వేట నిషేధ సమయంలో రావాల్సిన మత్స్యకార భరోసా పథకం తాలుకు డబ్బులు రాయలసీమ బెస్తలకు ఇవ్వలేదని మండిపడ్డారు. తమకు ఇంత వరకు మోపెడ్ వాహనాలు, వలలు, మొబైల్ వాహనాలు, ఐస్ ప్లాంట్లు, రవాణా ఐసోలేషన్ వాహనాలు మంజూరు చేయలేదన్నారు. ఓపక్క సంప్రదాయ మత్స్యకారులు జలవనరులపై పేటెంట్ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే, మరోపక్క 217 జిఓ తెచ్చి జలవనరులను మధ్యదళారులకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. బెస్తలను వెంటనే ఎస్టీ క్యాటగిరిలో చేర్చాలని వెంకటేశ్ డిమాండ్ చేశారు.

## కనీసం కార్పోరేషన్ ఛైర్మన్ ఇవ్వలేదు : పీజీ వెంకటేశ్

దాదాపు 25 లక్షలు జనాభా కలిగిన గంగపుత్రులు, బెస్తలకు ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్, ఎంపీ టిక్కెట్ ఇవ్వలేదన్నారు. కనీసం రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లోనూ బెస్తలకు మొండిచేయి చూపించారని పీజీ వెంకటేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బెస్తలకు న్యాయం చేయకుంటే మహానిరసన..

కర్నూలు జిల్లా కేంద్రంలో ఆధునిక చేపల మార్కెట్ నిర్మాణం కోసం భూమి పూజకు వచ్చిన మాజీ మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఇంతవరకు మార్కెట్ ను ఎందుకు పూర్తి చేయలేకపోయారని నిలదీశారు. ప్రస్తుత మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు కర్నూలు జిల్లాలో ఇప్పటికీ అడుగుపెట్టలేదన్నారు. ఇప్పటికైనా బెస్తలకు న్యాయం చేయకుంటే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు తిరగబడతారన్నారు. అధికార పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రంగన్న, గుర్రప్ప మహేష్ బెస్త సంఘము నాయకులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం పెరుమాళపల్లి గ్రామానికి చెందిన సాగర్ %డ% ప్రసన్న ల వివాహానికి హాజరైన చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ప్రతి పేదవానికి పథకాలు

- జగన్ మళ్లీ సీఎం అయితేనే అందరికీ న్యాయం
- జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు
- మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎన్నికలసమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పార్టీ అధికారంలోకి రాగానే 99 శాతం హామీలను అమలు చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట నిలబెట్టు కున్నారనిజడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు,మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి అన్నారు. ఓజిలి మండలం లోని మాచవరం సచివాలయంలో బుధవారం సర్పంచ్ పిండుకూరు మౌనిక రెడ్డిఆధ్వర్యంలో వైఎపి నీడ్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ రత్నాలు పథకాల్లో భాగంగా కులమత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేసి వారి జీవితాల్లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వెలుగు నింపారన్నారు. రాష్ట్రంలో నూతనంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుద్యోగులకు గ్రామ సచివాలయా ల్లో ఉద్యోగాలు కల్పించినిరుద్యోగ యువతను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నాడు నేడు ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో, వైద్యశాలలో అభివృద్ధి చేసిన ఘనత జగనన్నకి దక్కుతుందన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేసిన బోర్డుని ఆవిష్కరించి జెండాను ఎగరవేశారు. ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు చేసిన కరపత్రంలను పంపిణీ చేశారు.రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలంటే మళ్లీ జగనే రావాలి అని ప్రతి గడప కోరుకుంటుందని అందరికీ మంచి జరగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతిసచివాలయం లో ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి పాలన గడప వద్దకే తెచ్చారన్నారు. హెల్త్ సెంటర్ల ద్వారా నాణ్యమైన వైద్యం ఇంటి ముందుకే అందేలా చేశారన్నారు. గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ దేనన్నారు. జగనన్న పాలనలో నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్ర రాజు,మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, కుందాం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రవీణ,సర్పంచ్ పిండుకూరు. మౌనిక రెడ్డి,పిండుకూరు. మధు రెడ్డి, ఈశ్వర్ రాజు రామచంద్ర రాజు,యాకసిరి గోపాలయ్య,పెంచలయ్య, అజమతుల్లా,ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.









- సి.ఐ.టి.యు డిమాండ్.

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రోజు మున్సిపల్ రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపినాద్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి వివేకానంద రోడ్, ముత్యాల పేట, మీదుగా టవర్ క్లాక్ సెంటర్ కు, చేరుకొని ఆర్డిఓ ప్రాంగణంలో "వంట – వార్పు" కార్యక్రమానికి గూడూరు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరియు వెంకటగిరి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆధ్వర్యంలో "వంట – వార్పు"కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, సమాన పనికి – సమాన వేతనం, ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తానన్న వాగ్దానాలను అమలు చేయాలని నాలుగున్నర సంవత్సరం గడిచిపోతున్న ఇంకా మూడు నాలుగు నెలల్లో ఎన్నికలు వస్తున్నా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను తుంగ లో తొక్కారని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తానన్న మాట నిలబెట్టుకోవాలని, క్లాప్ డ్రైవర్లకు జి.వో.ఎం.ఎస్ నెంబర్ 7 ప్రకారం రూ 18,500/- జీతం ఇవ్వకుండా కేవలం 10 నుండి 12,000/- మాత్రమే ఇచ్చి, శ్రమదోపిడి చేస్తున్నారని పర్మినెంట్ సిబ్బందికి సి.పి.ఎస్.రద్దు, ఓ.పి.ఎస్, అమలు వాగ్దానానికి తూట్లు పొడిచారని, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, ఆప్కాస్ సంస్థ నుండి తొలగించి పర్మినెంట్ చేయాలని, సమాన పనికి – సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్అలవెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు ఆర్డీవో ఏ.వో గారికి గూడూరు, వెంకటగిరి, మున్సిపల్ సంఘ నాయకులు, సి.ఐ.టి.యు నాయకులు కలిపి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.ఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపీనాథ్, గూడూరు సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి యస్.సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామ%శీ%జి మణి, జిల్లా కమిటి సభ్యులు బి.పెంచల ప్రసాద్ (పి.పి),బి.మురళి, టి.రాఘవయ్య, వెంకటగిరి సి.ఐ.టి.యు జిల్లా సభ్యులు వి. చెంగయ్య, ప్రసాద్, సుబ్బయ్య, బి.చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు బి.రమేష్, కార్యదర్శి దారా. కోటేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి. ప్రభావతి, కార్యదర్శి,యం. సంపూర్ణమ్మ, నారాయణమ్మ సుబ్బమ్మ, వీరికి మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు ఎల్.ఐ.సి, పోస్టల్, ఆటో, భవనం, కెవిపిఎస్,వి.ఆర్.ఏ, ఆశ, సంఘాల నాయకులు నాయకురాల్లు మున్సిపల్ కార్మికులు చేపట్టిన శిబిరం వద్దకు వచ్చి వారికి సంఘీభావం తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వే నిర్వహించాలి

- ఎంపీడీవో రజినీకాంత్



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహం రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఓజిలి ఎంపీడీవో రజనీ కాంత్ సూచించారు. కుల గణన సర్వే శిక్షణ కార్యక్రమాన్ని ఓజిలి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. వందేళ్ల తర్వాత కుల గణనపై సర్వేను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. సర్వే ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య జీవన విధానం తెలుస్తుందన్నారు. ఈనెల 27 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, డిసెంబర్ 3నాటికి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు వెళ్లిన సిబ్బంది ప్రజలతో మంచిగా ప్రవర్తించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఓటీపీ, ఐరిష్, బయోమెట్రిక్ ద్వారా సర్వే చేయవచ్చన్నారు. కుల గణన నిర్వహించే సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వే పై అపోహలు తొలగించాలన్నారు. కుటుంబ సభ్యులను మ్యాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. సచివాలయ సెక్రటరీ ఆ పరిధిలోని వలంటీర్లతో సమావేశం ఏర్పాటుచేసి సూచనలు ఇవ్వాలని సూచించారు. సచివాలయ పరిధిలో సెక్రటరీలు బాధ్యతతో సర్వే చేయా లని సూచించారు. క్లస్టర్‌లో ఉన్న సిబ్బంది సెలవులు పెడితే ముందుగా అధికారులకు తెలియజేయాలన్నారు. సకాలంలో సర్వే పూర్తికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రజినీకాంత్ , ఎంఈఓ చంద్రశేఖర్ , సిరాజ్ ,రమేష్, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు తదితరులు ,పాల్గొన్నారు.